బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

గోపాల్‌పేట, అక్టోబర్ 20 : నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఉమ్మడి మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. వనపర్తి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న నిరంజన్ రెడ్డిని మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీ పీ బంకల సేనాపతి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు రఘు, కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్, వైస్ చైర్మన్ గువ్వల రాములు, రైతు బంధు సమితి అధ్యక్షుడు తిరుపతి యాదవ్, నారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాజుల కోదండం, రఘురామారావు ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేడీఆర్ నగర్ లో ..

వనపర్తి,అక్టోబర్ 20: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు కౌన్సిలర్ నాగన్నయాదవ్ కేడీఆర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం, నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కొనసాగలంటే కేసీఆర్, నిరంజన్‌రెడ్డిలను బలపర్చాలని కోరా రు. అలాగే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు అందజేశారు. కార్యక్రమం లో 32 వవార్డు అధ్యక్షుడు మల్లికార్జునస్వామి, చిలుక సత్యంసాగర్, మానపాడు వెంకటయ్య, శివన్న, నందిమల్ల గోపి, శ్రీనివాసులు, అడ్వకేట్ విష్ణువర్ధన్‌రెడ్డి, పూజారి వెంకటస్వామి, కిశోర్, చాకలినాగన్న, వెంకటేశ్, జ్ఞానేశ్వర్, సతీశ్‌గౌడ్, విరాట్ చారి, రవీందర్, లక్ష్మి , శ్రీలత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ పేట మండలంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ ఎస్ నాయకులు

రేవల్లి మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీ ఆర్ఎస్ నాయకులు

జిల్లా కేంద్రంలో 32 వవార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేడు అమరవీరుల దినోత్సవం

వనపర్తి టౌన్, అక్టోబర్ 20: జిల్లాకేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఎస్పీ రక్షితా మూర్తి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన పోలీసుల అమరవీరుల స్మరణ కోసం ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. ఉదయం 8:30గంటలకు ఈ వేడుకలు ఉంటాయని, ముందుగా పరేడ్, అమరవీరుల కుటుంబాల పరామర్శ, వారితో ముఖాముఖి నిర్వహించనున్నట్లు చెప్పారు.

పోలీస్ అమరవీరుల స్థూపం

జిల్లాలో అమరుల స్మరణ

జిల్లావ్యాప్తంగా విధి నిర్వహణలో మృతిచెందిన అమర వీరులను స్మరణ చేపట్టనున్నారు. జిల్లాలో వీపనగండ్ల మండలం తూంకుంట ప్రధాన రహదారిపై నక్సల్స్ మందుపాతర పేల్చడంతో బ్లాస్టింగ్‌లో మృతిచెందిన ఎస్సై భాస్కర్‌రెడ్డి, కానిస్టేబుల్ గోపాల్, ఆంజనేయులు, ఆత్మకూర్ పరిధిలో ప్రధాన రహదారిపై నక్సల్స్ ఘాతుకానికి బలైన అంజద్‌మొహినుద్దీన్ మృతిచెందారు. వీరిని స్మరించుకుంటూ ఈ వేడుకలు నిర్వహించనున్నారు. అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల, కళాశాల స్థాయిల్లో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నారు. జిల్లాస్థాయి అవార్డులతోపాటు రాష్ట్రస్థాయి అవార్డులకు కూడా ఈ పోటీలు నిర్వహించనున్నారు. అదేవిధంగా సామాజిక బాధ్యతతో అవగాహనను పెంపొందిస్తూ నిర్వహించే డాక్యు మెంట్ చాయచిత్రాల పోటీలు, రక్తదాన శిబిరాలు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ, షార్ట్‌ఫిలీమ్స్, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢ నమ్మకాలు, అత్యవసర సమయంలో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ తదితర అంశాల్లో పోటీలను నిర్వహించనున్నారు. ఈ నెల 22 నుంచి 31వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించడంతోపాటు పబ్లిక్ ప్రదేశాల్లో కళా బృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, అక్టోబర్ 20: ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన అభ్యర్థులు డీఎస్సీ ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కోసం https://tsbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో బీసీ స్టడీ సర్కిల్ గద్వాలలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు వార్షిక ఆదాయం రూ.5లక్షల మించరాదని, ఇంటర్, ఎస్ఎస్‌సీ, డిగ్రీ, బీఎడ్, కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు, టెట్ పాస్ మార్క్ మెమోతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9908560268 లేదా 08546293022 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఎన్‌సీసీ శిబిరానికి ప్రభుత్వ డిగ్రీ విద్యార్థుల ఎంపిక

వనపర్తి టౌన్, అక్టోబర్ 20 : ఈనెల 21వతేదీ నుంచి నవంబర్ 1 వరకు జరుగనున్న ఎన్‌సీసీ శిక్షణ శిబిరానికి వనపర్తి పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు చెన్నకేశవులు, ఠాగూర్ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఎన్‌సీసీ జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు.అనంతరం మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరుగనున్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ శిబిరానికి ఎంపికయ్యారని, ఈ శిబిరంలో జాతీయ సమైక్యత కోసం వివిధ రాష్ట్రాల సంస్కృతుల సమ్మేళనం, విలువలు, ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు, మ్యాప్ రీడింగ్, ఇతర నైపుణ్యాలు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పర్యావరణ పరిరక్షణ, నాయకత్వ లక్షణలు లాంటి అంశాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. శిబిరానికి ఎంపిక కావడంపై విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

జాతీయస్థాయి ఎన్‌సీసీ శిక్షణ శిబిరానికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతి

వనపర్తి టౌన్, అక్టోబర్ 20 : జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో శుక్రవారం రాత్రి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి పాల్గొని పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుడు, ప్రకృతికి మానవీయ సంబంధాలతో కూడిన పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో గ్రీన్ టీం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న సింగిరెడ్డి వాసంతి

పట్టణంలోని పలు వార్డుల్లో ఫైడే..డైడే

వనపర్తి,అక్టోబర్ 20: జిల్లా కేంద్రంలోని పలు వాడుల్లో నిర్వహించిన ఫైడే..డైడే కార్య క్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్‌జీ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి నిల్వ నీరు ఉండే సిమెంట్ ట్యాంక్, డ్రమ్ముల్లో, కూలర్లను పరిశీ లించారు. దోమల వృద్ధి వల్ల మలేరియా, డెంగీ, చికన్‌గున్యా లాంటి వ్యాధులు ప్రభలుతాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణలో ఉండే నిల్వనీటి పాత్రలను కనీసం వారానికి ఒకసారి పారబోసి శుభ్రంగా కడుకోవాలన్నారు. ఆరబెట్టి నీరు నిల్వ చేసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసి స్టెంట్ రాజు, శ్రీనివాసులు, ,ఆశకార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.

Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడీస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899

NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

PLOT FOR SALE

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.

NT-320707

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794